నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
nipuna
Every Wednesday Free Suppliment
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
13 నవంబర్ 2024
పేజీలు 8

నమస్తే మిత్రమా!
నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే
పత్రికలకు చందాదారులు కావాలనుకొంటున్నారా?
ఈ కింది నంబర్‌కి మిస్డ్‌కాల్ ఇవ్వండి
96725 33434
మరిన్ని వివరాలకు ఈ కింది నంబర్లను సంప్రదించండి.
86396 99985
86396 99986

# డిజైన్ కోర్సులు

## నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్‌లో ప్రవేశాలు

కొత్తదనం కోసం నిత్యం తపించే ప్రపంచం. ప్రతి పనిలోనూ సృజనాత్మకత కోసం చూస్తున్న రోజులు ఇవి. దీని కోసం యువత కూడా పరిశ్రమిస్తుంది. సాంకేతికత కొత్త పుంతలు తొక్కుతున్నది. కొత్త ఆవిష్కరణలు చేయాలనుకునే వారికి, సృజనాత్మకతకు పదును పెట్టాలనుకునే వారికి సువర్ణావకాశాలు కల్పించే నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్ (ఎన్‌ఐడీ)లో యూజీ, పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం ప్రకటన విడుదలైన నేపథ్యంలో ఆ వివరాలు సంక్షిప్తంగా.....



దేశంలోని ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో ఎన్ఐడీ ఒకటి. రీసెర్చ్, ఇండస్ట్రియలైజేషన్, కమ్యూనికేషన్, టెక్స్‌టైల్, ఐటీ ఇంటిగ్రేటెడ్ డిజైన్‌లో ఎన్ఐడీ అంతర్జాతీయంగా పేరు గాంచింది. వాణిజ్య, పరిశ్రమల శాఖ పరిధిలోని స్వతంత్ర సంస్థ. ఇది అహ్మదాబాద్, బెంగళూరు, కురుక్షేత్ర, విజయవాడలో క్యాంపస్‌లు కలిగి డిగ్రీ, పీజీ కోర్సులను అందిస్తున్నది. డిజైన్‌కు సంబంధించి అత్యంత ప్రావీణ్యత, నిపుణత కలిగినవారిని అందించాలనే ఉద్దేశంతో సారాభాయ్ కుటుంబం స్థాపించిన ఈ సంస్థ నేడు జాతీయ ప్రాముఖ్యత కలిగినదిగా ఎదిగింది.

**సంస్థ చరిత్ర**

- దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన కొత్త (1950)లో జాతీయ, అంతర్జాతీయ ఒత్తిళ్ల నేపథ్యంలో ఈ సంస్థ ఆవిర్భవించింది. కొత్తగా ఏర్పడ్డ దేశ నిర్మాణంలో భాగంగా పాత సంప్రదాయాలను, ఆధునికతను సమతుల్యం చేస్తూ ఏర్పాటు చేసిన విద్యాసంస్థల్లో ఇది ఒకటి.
- 1950లో ఇండియన్ క్రాఫ్ట్స్ ట్రెడిషన్స్‌లో భాగంగా ప్రముఖ రచయిత పీ జయకర్ ఆలోచనలతో డిజైన్‌కు సంబంధించిన సంస్థ కోసం కసరత్తు జరిగింది. 1957లో భారత ప్రభుత్వం దేశంలో పారిశ్రామికీకరణకు తోడ్పడే సూచనలు, సలహాలు ఇవ్వమని ఫోర్డ్ ఫౌండేషన్‌ను ఆహ్వానించింది. దేశవ్యాప్తంగా ఆయా రంగాలకు చెందిన వేలాదిమందిని కలిసిన ఫోర్డ్ ఫౌండేషన్ నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. ఆ నివేదికల ఆధారంగా సారాభాయ్ కుటుంబం నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండస్ట్రియల్ డిజైన్‌ను 1961లో ప్రారంభించింది. మొదట దీన్ని స్వతంత్ర సంస్థగా అహ్మదాబాద్‌లో ఏర్పాటు చేశారు. గౌతమ్ సారాభాయ్, గిరా సారాభాయ్‌లు దీని ఏర్పాటులో కీలకపాత్ర పోషించారు.

**ఎన్ఐడీ అందించే కోర్సులు**

- బ్యాచిలర్ ఆఫ్ డిజైన్ (బీడీఈఎస్)
- ఇది నాలుగేండ్ల డిగ్రీ కోర్సు. దీన్ని ఎన్ఐడీ అహ్మదాబాద్ క్యాంపస్ ఆఫర్ చేస్తుంది. మొత్తం 125 సీట్లు.

**ఫ్యాకల్టీ ఆఫ్ కమ్యూనికేషన్ డిజైన్‌లో సీట్ల వివరాలు**

- యానిమేషన్ ఫిల్మ్ డిజైన్- 19, ఎగ్జిబిషన్ డిజైన్- 13, ఫిల్మ్ అండ్ వీడియో కమ్యూనికేషన్- 13, గ్రాఫిక్ డిజైన్- 19 సీట్లు ఉన్నాయి.

**ఫ్యాకల్టీ ఆఫ్ ఇండస్ట్రియల్ డిజైన్‌లో**

- సిరామిక్ అండ్ గ్లాస్ డిజైన్- 13, ఫర్నిచర్ అండ్ ఇంటీరియర్ డిజైన్- 13, ప్రొడక్ట్ డిజైన్- 19 సీట్లు ఉన్నాయి.

**ఫ్యాకల్టీ ఆఫ్ టెక్స్‌టైల్, అపరెల్, లైఫ్‌స్టైల్ అండ్ యాక్ససరీ డిజైన్‌లో..**

- టెక్స్‌టైల్ డిజైన్- 19 సీట్లు ఉన్నాయి.
- ఎన్ఐడీ ఏపీలో 75, ఎన్ఐడీ హర్యానాలో 75, ఎన్ఐడీ మధ్యప్రదేశ్‌లో 75 + సూపర్‌న్యూమరీ 11, ఎన్ఐడీ అసోంలో 75 సీట్లు ఉన్నాయి.




**అర్హతలు**

- 10+2/ ఇంటర్ (సైన్స్, ఆర్ట్స్, కామర్స్ తదితర) కోర్సుల్లో ఉత్తీర్ణులైన వారు లేదా ఫైనల్ ఇయర్ చదువుతున్నవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.

**వయస్సు:** 2004, జూలై 1 లేదా తర్వాత జన్మించిన వారు అర్హులు.

- ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు ప్రభుత్వ నింబంధనల ప్రకారం వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.

**మాస్టర్ ఆఫ్ డిజైన్ (ఎండీఈఎస్)**

- ఈ కోర్సును అహ్మదాబాద్, బెంగళూరు, గాంధీనగర్ క్యాంపస్‌లు అందిస్తున్నాయి. ఇది రెండున్నరేండ్ల కోర్సు.
- కమ్యూనికేషన్ డిజైన్‌లో 76, ఇండస్ట్రియల్ డిజైన్‌లో 100, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్‌లో 76, ఇంటర్ డిసిప్లినరీ డిజైన్ స్టడీస్‌లో 38, టెక్స్‌టైల్, అపరెల్, లైఫ్‌స్టైల్ అండ్ యాక్ససరీస్ డిజైన్‌లో 57 సీట్లు ఉన్నాయి.

**అర్హతలు:** 10+2 విధానంలో నాలుగేండ్ల డిగ్రీ ఉత్తీర్ణత లేదా ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత. 2025, జూన్ 25లోగా డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. లేదా నాలుగేండ్ల కాలవ్యవధి గల డిజైన్/ఫైన్ ఆర్ట్స్ లేదా అప్లయిడ్ ఆర్ట్స్/ ఆర్కిటెక్చర్‌లో ఉత్తీర్ణత.

- 1993, జూలై 1న లేదా తర్వాత జన్మించిన వారు అర్హులు.

**ఎంపిక విధానం**

- బ్యాచిలర్ ఆఫ్ డిజైన్‌లో ప్రవేశానికి రెండు దశల్లో నిర్వహించే డిజైన్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ప్రిలిమ్స్, మెయిన్స్ ద్వారా ఎంపిక చేస్తారు.
- మాస్టర్ ఆఫ్ డిజైన్ కోర్సుల్లో ప్రవేశానికి ప్రిలిమ్స్, మెయిన్స్ నిర్వహిస్తారు.

**ముఖ్యతేదీలు**




- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: డిసెంబర్ 3
- పరీక్షతేదీ (ప్రిలిమ్స్): 2025, జనవరి 5
- వెబ్‌సైట్: https://admissions.nid.edu/NIDA2025